03 SEP 2020
03 SEP 2020
ENADU



# లంబో.. ధర!

యానాం, న్యూస్‌టుడే: కనకాలపేటలోని రామాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుడి 12వ ఉత్సవాల్లో భాగంగా బుధవారం లడ్డూ ప్రసాదానికి వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కాటంశెట్టి వెంకటరామ్మూర్తి వరుసగా తొమ్మిదోసారి వినాయకుడికి సమర్పించిన 36 కిలోల లడ్డూను వేలంలో సొంతం చేసుకున్నారు. ఈ పర్యాయం రూ. 5.22 లక్షలు మొత్తానికి లడ్డూను దక్కించుకున్నారు. వేలం అనంతరం గ్రామస్థులు ఊరేగింపుగా వరసిద్ధి వినాయకుడి విగ్రహాన్ని గోదావరిలో నిమజ్జనం చేశారు.

**యానాం:** యానాంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో ఖాతాదారులు, వారి కుటుంబ సభ్యులు, సిబ్బంది క్షేమం కోసం స్వచ్ఛంద లాక్‌డౌన్ బుధవారం నుంచి 13 రోజులపాటు అమలు చేస్తున్నట్లు క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వరలక్ష్మీ సూరిబాబు తెలిపారు. సంఘ సభ్యులంతా సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

**యానాం:** కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ.50 లక్షలు నష్టపరిహారాన్ని కరోనా రోగులకు వైద్యచికిత్స అందిస్తున్న వైద్యులు, ఇతర అన్ని రకాల వైద్య సిబ్బందికి వర్తింపజేయాలని యానాం బీఎస్పీ అధ్యక్షుడు ధూళిపూడి మాధవ వెంకన్న డిమాండ్ చేశారు. కరోనాతో చనిపోయిన ఎక్స్‌రే టెక్నీషియన్‌కు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు పరిహారం ఇవ్వాలని, కరోనాతో చనిపోయిన రోగుల కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం ఇవ్వాలన్నాడు.

## వైరస్ విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**యానాం :** కరోనా వైరస్ మరింత విస్తరించకుండా ఉండాలంటే ప్రభుత్వం నిర్దేశించిన జాగ్రత్తలన్నీ వ్యాపారులు పాటించాలని యానాం ఎస్పీ ఆర్. భక్తవత్సలన్, సీఐ గూటం శివగణేష్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ట్రాఫిక్‌పోలీస్ స్టేషన్లో వర్తకసంఘం సభ్యులతో మాట్లాడుతూ దుకాణాల్లో గుంపులుగా నిలబడకుండా భౌతికదూరం, శానిటైజర్ వినియోగం వంటి జాగ్రత్తలు పాటించేలా చూడాలని చెప్పారు.

## హోం ఐసోలేషన్ నిర్ధారణకు కమిటీ ఏర్పాటు

**యానాం:** యానాంలో హోం ఐసోలేషన్‌లో ఉండి ఎవరు చికిత్సపొందాలో డిప్యూటీ తహసీల్దారు, వైద్యాధికారి, జోన్ సూపర్‌వైజర్ల కమిటీ నిర్ణయించాలని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా నేతృత్వంలో అధికారులు బుధవారం నిర్ణయించారు. 16 జోన్లలో హోం ఐసోలేషన్‌లో ఉన్నవారి ఇళ్లను పోలీసులు, వైద్య సిబ్బంది నిత్యం తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు.

ANDHRA JYOTHI
03 SEP 2020
03 SEP 2020



## యానాంలో భారీ పండుగొప్ప

యానాం, సెప్టెంబర్ 2: యానాంలో మత్స్యకారుల వలలో 20 కిలోల పండుగొప్ప పడింది. స్థానిక మార్కెట్‌లో బుధవారం పోనమండ భద్రం, రత్నం దంపతులు ఈచేపను వేలం పాటలో రూ.12వేలకు పాడుకున్నారు. ఇంత భారీ పండుగొప్ప వలలో పడటం ఇదే ప్రథమం. వేలం పాటలో ఎక్కువ మంది పాల్గొన్నారు.

## వెయ్యికి చేరువలో కొవిడ్ కేసులు

యానాం, సెప్టెంబర్ 2: యానాంలో కరోనా పాజిటివ్ కేసులు 973కి చేరాయి. బుధవారం 46కేసులు నమోదయ్యాయి. రోజు రోజుకు ప్రైమరీ కాంటాక్ట్ ద్వారా కేసులు మరింత పెరిగిపోతున్నాయి. కేసులు పెరుగుతున్నా ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఎవరికైనా లక్షణాలుంటే పరీక్షలు చేయించుకోవాలని మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్ మీనాలు ఇప్పటికే పలుమార్లు సూచించారు. పాజిటివ్ వచ్చిన వ్యక్తులు హోంఐసోలేషన్‌లో ఉంటూ కుటుంబ సభ్యులతో కలిసి ఉండటంతో కేసులు పెరుగుతున్నాయి. స్వీయ నియంత్రణతోనే కరోనాను అరికట్టవచ్చని అధికారులు సూచిస్తున్నారు. మాస్కులు ధరించి, భౌతిక దూరం పాటించాలని సూచిస్తున్నారు. 26మంది మృతిచెందగా 641మంది డిశ్చార్జ్ అయ్యారు. 306 యాక్టివ్ కేసున్నాయి.